# మీ జాబులు - మా జవాబులు

**ఎస్. జానకి, రాజమండ్రి.**

**సంఘమిత్ర చదువుతుండగా నాలో ఏదో మార్పు వచ్చినట్లు మా ఇంటిల్లిపాదీ అంటున్నారు. ఇంతకు ముందులాగ అన్నిటికీ విసుక్కోవడం చెయ్యడం లేదు. శాంతంగా పనులు చేసుకుంటున్నానని వారి మాట. ఈ విషయము ఆనందంతో పంచుకోవాలని ఈ జాబు వ్రాస్తున్నాను.**

ఇదే మాట వినాలనే ధ్యేయంతోనే సంఘమిత్ర పత్రికను రెండు సంవత్సరముల క్రితం మొదలుపెట్టాము. మా ప్రయత్నం సఫలమవుతున్నందుకు ఆనందంగా ఉంది. మీలాగే అందరిలో మార్పు వస్తే సమసమాజ నిర్మాణము చేరువలో ఉన్నట్లే! ఈ అనంత విశ్వంలో మనము ఏమిటి? మన కర్తవ్యం ఏమిటి? మన బాధ్యత ఏమిటి? తెలుసుకుంటే అదే వ్యక్తిత్వ వికాసం. ||సం||

*** *** ***

**ఓ పాఠకుడు**

**పత్రికను ప్రింట్ చేస్తున్నప్పుడు, మేధామాత్రికలు, సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! శీర్షికలు తెలుగు, ఇంగ్లీషులోనూ ఉండడం వలన ప్రింటు తీసుకోడానికి ఎక్కువ సమయం పడుతోంది. అలా కాకుండా తెలుగు కాని, ఇంగ్లీషుగాని ఏదో ఒకటే select చేసుకునే సదుపాయం ఉంటే బాగుంటుంది.**

మీ సూచనను అమలు చేసాము. గమనించే ఉంటారు.

*** *** ***

**కె .స్నేహ.**

**ముఖచిత్రము గురించి తెలియజేస్తే బాగుంటుంది. చిత్రమును అందించిన వారి పేరు తెలియజేయడం లేదు ఎందుకని? మేము కూడా ముఖచిత్రము కొరకు ఏమైనా పంపించవచ్చా?**

ఇదే విషయము గత నెలలో ప్రస్తావనకి వచ్చింది. ఇప్పటికే మార్పు గమనించే ఉంటారు. మీరు కూడా ఏమైనా ముఖచిత్రము కొఱకు పంపవచ్చు. ఈ పత్రికలో అందరూ భాగస్వాములు కావాలన్నదే మా ఆకాంక్ష.

*** *** ***

**ఎన్. గోపి, హైదరాబాదు.**

**సంఘమిత్రకు సినిమా రివ్యూల వంటివి వ్రాయవచ్చా? ఏమైనా నిబంధనలున్నాయా?**

వ్రాయవచ్చు. అవి ఎవరినీ కించపరచకుండా ఉండేటట్లు, సభ్యతకు కట్టుబడేవిధముగా ఉంటే ముద్రణకు అభ్యంతరము లేదు.